



# నమ్మలేని నిజాయితీ

ఎ. శోభా-కామత్

రైలు ఒక్క కుదుపుతో ముందుకు కదిలింది. ఆ కుదుపుకు కంపార్ట్‌మెంటులో కూర్చొని, మాటల్లో పడి, ప్రపంచధ్యానే లేనివారు ఒక్కసారి వులిక్కిపడ్డారు ప్రయాణానికి సిద్ధమైనట్టు గట్టిగా కూత వేసింది. ఆ అరుపుకి ఉదయ్‌కుమార్ గట్టిగా చెవులు మూసుకున్నాడు. ప్లాట్‌ఫారమ్ మీద జనం క్రిక్కిరిసి వున్నారు. చికాకు వేసింది ఉదయ్‌కి. కొందరు గబ గబ తమ కంపార్టుమెంట్లోకి జొరబడుతున్నారు. దిగవలసినవారు ఎక్కేవారికన్నా ఎంతో ఆదుర్దాగా, కిందికి దిగడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. తను మెల్లిగ ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంట్లోకి ఎక్కాడు ఉదయ్. తెరచి వున్న కిటికీ దగ్గర కూర్చున్నాడు.

'చూడు ఉదయ్ సామాన్లు జాగ్రత్త. ప్లేనుమీద వెళ్ళమంటే కాదంటివి. చూడు ఎంత రద్దీగా వుందో" అంటు రైలు ప్రయాణంలోని విసుగునంత తన మొహముపై చూపించాడు భానుభాస్కర్ రావ్. ఉదయ్ కుమార్ బాబాయి.

"ఒరేయ్ ట్రెయిన్‌లో ప్రయాణం చేయడం నీ ఫస్టు ఎక్స్‌పీరియన్స్ కదూ ... నీవు చేరాక ట్రెయిన్‌లోని అనుభవాలను రాస్తూ నాకో ఉత్తరం రాయాలి సుమా'అంటు సుకుమార్, ఉదయ్‌కుమార్ చేయిని మెల్లిగ నొక్కేడు. అతని సన్నని పెదవులు చక్కగా నవ్వాయి.

రైలు కాస్త త్వరగ ముందుకు పోతున్నట్టు అనిపించి 'ఇక వస్తాను బాబాయ్, సెలవ్'అన్నాడు ఉదయ్ బండి ప్లాట్‌పారం వదలి వడి వడిగా ముందుకు పోతుంది. దూరం నుంచి సుకుమార్ చేతులు ఊపేడు అతనివే కాక ఇంకా ఎన్నో చేతులు చక్కగ ఊగుతున్నాయి. ఇది చూస్తుంటే చాలా ముచ్చటేసింది ఉదయ్‌కు.

* * *

రైలు వేగాన్నిపుంజుకుంది. ఎవరో స్త్రీ కాళ్ళకు గజ్జెలు కట్టుకొని లయబద్ధకంగా అడుగులు వేస్తున్నట్టు అనిపించింది ఉదయ్‌కు అతని కళ్ళ ముందు సుకుమార్ మెదిలాడు. అతను తన కన్న మూడేళ్ల చిన్నవాడు. కాస్తా పొడుగైన విగ్రహం, కొంచెం నలుపే కాని. ముఖం మీద మాంచి కళ ఉట్టి పడుతుంది. అతనివి చాలా చురకైన కళ్ళు, చదువులో కాస్త వెనకే. కాబట్టి పి. యు. సి. లోనే తన చదువును ఆపేశాడు, కాని వ్యాపారంలో అతనిది తండ్రికి మించిన బుద్ధి తన బాబాయి ఫ్యాక్టరీలను అతను ఎంత చాకచక్యంగా నడుపుట లేదు .. అతని తండ్రికి ఇప్పుడు చాలా భారం తగ్గింది. సుకుమార్‌కి ఇంట్లోకాస్తా గారాబం ఎక్కువ కాను మరి, భానుభాస్కర్ గారి ఏకైక పుత్రుడాయే మరి" మనస్సు లోనే అనుకున్నాడు ఉదయ్. మరి తను కూడా తన తండ్రికి ఏకైక పుత్రుడు. తను కూడ గారాబంగా పెరిగిన వాడే, తన తల్లి తనను యింతవరకు ఒక్క మాట తిట్టి ఎరగదు. ఆమె తనను తిట్టినా, ఎంతో మెత్తగా తిడుతుంది తనకు బుద్ధిగరపాలని వుంటే, ఎంతో చాకచక్యంగా చెపుతుంది ఓరేయ్ ఉదయ్ చూడరా. పి. యు. సి. చదివిన వాడు సుకుమార్, తండ్రి బరువును ఎలా తగ్గిస్తున్నాడో" అని అనే బదులు, 'చూడు ఉదయ్ మొన్ననే పరీక్షలు వ్రాసివచ్చావు. ఒక్కసారి, చిన్నమ్మ వూరికి వెళ్ళిరానాయనా, చిన్నమ్మను చూచి నట్టు వుంటుంది... మనో వికాసం కూడ అవుతుంది" అని ఎంతో ప్రేమగ నచ్చ చెప్పుతుంది. తల్లి తెలివి తేటలకి మనస్సులోనే నవ్వుకున్నాడు అతడు. తనకు తోడుగా వెంకన్నను, మారయ్యను పంపించింది.

ఏందో తన కంట్లో పడ్డది. గట్టిగా కళ్ళు నులుముకున్నాడు. కళ్ళు మండ సాగాయి, తన హేండ్‌కర్చీఫ్‌తో కళ్ళను తుడ్చుకున్నాడు, సన్నని బొగ్గు చూర. విసుక్కున్నాడు ఉదయ్. తన కోపాన్నంత దిగమింగుతూ. గట్టిగా తలుపు మూసాడు.

'ఏం ! బాబు కండ్లు అట్టా ఎర్రనై పోనాది." అంటు వంగి ఉదయ్‌కన్నుల్లోకి చూనేడు వెంకన్న.

'కండ్లు కడగడానికి నీలు తెమ్మంటారా సిన్న బాబుగోరు' అంటు మెల్లిగ లేచాడు మారయ్య.

'కన్నుల్లో నలుసు పడింది, ఆఁ... ఫరవా లేదులే' అని ముక్తసరిగా జవాబిచ్చాడు. వొళ్ళు మండింది ఉదయ్‌కి. ఒకవైపు కనుమంట ఒక వైపు వీరి సవాలక్ష ప్రశ్నలు. తనకు తోడు వుంటారని. తన వెంట తోకలాగ పంపింది తన అమ్మ అంటు నెత్తి చరుచుకున్నాడు.

* * *

ట్రెయిన్, లయబద్ధంగా ముందుకు సాగుతూ వుంది. ఉదయ్‌లోని ఆలోచనలుకూడ వడివడిగా ముందుకు పోతున్నాయ్. తను ఈ సంవత్సరమే ఎమ్. ఎస్. సి. డిగ్రీ పుచ్చుకున్నాడు. బి.ఎస్.సి. అయ్యాక చదువాపమని, తన తండ్రి తన నెంతో బలవంతము చేశాడు. దానికి కారణము లేక పోలేదు. తనతండ్రికి వయస్సుమళ్ళింది శరీరంలో శక్తి రోజురోజుకు క్షీణించిపోతున్నది. తమది చాలా

పెద్దవ్యాపారము తన తండ్రి ఎన్ని కంపెనీలు నడుపుతున్నాడు.

.. మూడు సబ్బు ఫ్యాక్టరీలు, ఒక గ్లాసు ఫ్యాక్టరీ వుంది. తన తండ్రికి సయిడ్ బిజినెస్ కూడవుంది అదే... డబ్బు వడ్డీకి ఇస్తుంటాడు కారు అమ్మే వ్యాపారంవుంది ఒకవైపు పనివాళ్ళ యూనియన్ గొడవలు ఇంకోవైపు డబ్బు పుచ్చుకున్న వాడి వడ్డీగోలా కార్లు మంచి లాభాలకి బేరము కుదరకపోవడము ఏ వైపునుండి డబ్బు మింగడామా . అని ఫ్యాక్టరీ మేనేజర్ల సన్నాగము. ఇన్ని జంజాటాలువున్నా కూడా, తన తండ్రి అప్పుడప్పుడు సభలో పాల్గొనేవారు, ప్రారంభోత్సవాలకు వెళ్ళేవారు .. బీదింటి ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు... తీర్థయాత్రలకు వేళ్ళేవారు ..

హూష్ .. ఇవన్ని తలచుకుంటుంటే నీరసం వచ్చేసింది ఉదయ్‌కు. మై గాడ్...! తన తండ్రి మనిషా యంత్రమా. అందుకే కాబోలు తన తాతలనాటి ఆస్తి ఒక లక్షవుంటే .. వ.. ది లక్షలకు పెరిగింది ఈ ఆలోచనలతో అతని బుఱ్ఱ వేడెక్కసాగింది. రైలుబండి బొగ్గువేడికి తట్టుకోలేక పొగలు గక్కుతూ ముందుకు నడుస్తూనేవుంది.

మెల్లిగా కిటికీతలుపులు తెరవబోయాడు ఉదయ్.

"బా ..బా. బ్బు నే తెరుస్తాలెండి' అని అంటు గబుక్కున లేచి కిటికీ తలుపుతెరిచాడు మారయ్య. మెత్తని సోఫాస్పర్శ యెరగని వెంకన్న ఆటు వైపు మొహం తిప్పుకొని గుర్రుపెడ్తున్నాడు.

కిటికీకి కాస్త దూరంగా జరిగి కూర్చొని ప్రకృతిని పరిశీలగా చూడసాగాడు ఉదయ్ అది సంధ్యా సమయం. పక్షులు గుంపులు, గుంపులుగా తమతమ గూటికి చేరుతున్నాయి. సూర్యుని వేడికి తాళలేక ఆకాశం విషం గ్రక్కుతుంది కాబోలు దట్టమైన నీలమరంగులో వుంది. సూర్యుడు నిప్పులుగ్రక్కుతూ సముద్రుడి వొడిలో మొహం దాచుకోడానికి మెల్లిగా అస్తమిస్తున్నాడు. సూర్యుని యెర్రనిరంగు ఆ సముద్రుడి అలలపై జలక్రీడ లాడుతున్నాయి. ఆ సముద్రుడి కేసే చూడసాగాడు ఉదయ్, అతని ఒడిలో ఎన్ని ప్రాణాలు జీవిస్తున్నాయి. ఎన్ని హింసాకాండలు జరుగుతున్నాయ్. ఎంత...సంచలనంగా వుందో అక్కడ...!!!

ఎంతో ప్రభావంతుడగు సూర్యునికూడా తనఒడి చేర్చి శాంత పరిచే గుణం ఆ సముద్రుడిలోవుంది. అయినా సముద్రుడు ఎంత గంభీరంగావున్నాడు. రైలు చక్రాలు వంతెన దాటింది. చల్లని పిల్లతెమ్మెరలు ఉదయ్ ఉంగరాల జుట్టుతో కేచులాడుకుంటున్నాయ్,

* * *

తన తండ్రి కూడ ఆ సముద్రుడి లాంటివాడే. అతని హృదయము తండ్రి మీద గౌరవాభిమానాలతోవుప్పొంగింది. తనతండ్రి తనను బి ఎస్సి తో చదువును కట్టబెట్టమన్నాడు. దానికి కారణము తనకు తెలుసు. కాని తండ్రి వ్యవహారాలలో తల దూర్చడం అప్పుడు తనకు ఇష్టం లేకుండింది ఇప్పుడు ..ఇప్పుడు కూడ తనకు ఇష్టంలేదు కాని ఏం చేయడం తనకు తప్పనిసరి అయిపోయింది.

అక్కడక్కడ చిన్న చిన్న స్టేషన్లలో, తన ఆయాసాన్నంతా వెళ్ళగ్రక్కుతు మెల్లగఆగుతూంది బండి. కాని తన ఆలోచనకు బ్రేకు వెయ్యలేకపోయాడు ఉదయ్.

* * *

రేపు పొద్దునే తను ఇల్లు చేరుతాడు. ఆ ఒక్క రోజు తనకు రెస్టు ఇక మరునాడు నుండి తన తలమీద ఎన్ని బాధ్యతలు పెడ్తాడో తన తండ్రి ఆ బాధ్యతలను తను చాకచక్యంగా నిర్వహించగలడా...? ఒక నిట్టూర్పు వదిలాడు ఉదయ్ తనకు అంతటి శక్తి లేదనిపించిం దతనికి. కాలేజీ జీవితం జ్ఞాపకం వచ్చిం దతనికి — అది తలచుకుంటుంటే. అటువంటి రోజులు ఇక రావనిపించింది తను తన ఫ్రెండ్సుతో కలసి ఎన్నెన్ని చిలిపి వేషా లెయ్యలేదు ..? ఎంద రమ్మాయిలను ఏడిపించలేదు ...తన ఫ్రెండ్సు అనేవాళ్ళు తనది మాంచి పర్సనాలిటీ విగ్రహం అట. కాబట్టి తనందరు కాలేజీ హీరో' అని పిల్చేవారు. వాళ్ళన్నది నిజమే తను ఎన్ని నాటకాలు వెయ్యలేదు? తనను ఇంగ్లీషు నాటకంలోకి తీసుకోవాలని ఇంగ్లీష్ లెక్చరరు, తెలుగు నాటకంలోనే వుండాలని తెలుగు పండితుడు, కాదు హిందీ నాటకంలో హీరోగా వుండాలని హిందీ పండితులు ఎన్నో సన్నాగాలు వేసేవారు మనస్సులోనే నవ్వుకున్నాడు ఉదయ్.

**ప్రేమ**

మహత్తర ప్రేమ – సన్నిధికీ
లాక్కుంటుంది దూరంగా
త్రోసి వేస్తుంది.

— శరత్ చంద్రుడు

ఎవరి రక్తం తనలో ప్రవహిస్తుంది... ?? రాయ్ బహదూర్ రామచంద్రారావుగారిది అహం తరంగాలు అతని ఆలోచనా తరంగాలు చేతులు చేతులు కలుపుకున్నాయి తన తండ్రి మాత్రం తక్కువ వాడా వయస్సు మళ్ళిన వాడిలా కనబడడే. తనకూ...తండ్రి పోలికలే వచ్చాయట అని అప్పుడప్పుడు తన చుట్టాలు చెప్పేవాళ్ళు. అతను యాంత్రికంగా భుజాలు ఎగిరేశాడు. తనకు తన తండ్రికి పోలికలుఒకటైన, గుణంలో ఎంతో తేడా. తన తండ్రి నడకలోనే ఎంతో హుందాతనము ఉట్టిపడుతున్నది. మరి తను.. హుఁ .. ఎంతో నిర్లక్ష్యంగా నడుస్తాడు వారి మొహం ఎప్పుడు.. గంభీరంగా వుంటుంది తను తన మొహాన్ని అలాపెట్టలేడు. తనతండ్రి మొహంపై నవ్వు వెలిగించాలని తమ ఫ్యాక్టరీ మేనేజర్లు ఎన్ని ప్రయత్నాలు చేస్తుంటారు. తమతమ మంచితనాన్ని అతని ఎదుట ఎలా చూపాలోఅని కూలివాళ్లు ఎంత తికమక పడ్తారు. తన తండ్రి ఎప్పుడైనా నవ్వితే ఎంత...హుందాగా వుంటుంది తనలా బిగ్గరగా చేతులు చరుస్తూ నవ్వరు మెల్లగ చక్కగా నవ్వుతారు. ఆ నవ్వులో ఎంతో అర్థం దాగివుందేది.

తను అలాకాదు ప్రతి చిన్న, చిన్న, విషయాలకి నవ్వుతాడు. ఛ్చి...ఛ్చి...తను ఇంకా అలా వుండకూడదు. ఈ ఆలోచన అతనికి ఇబ్బందిగా తోచింది ఇక మీదట తను చాలా అరుదుగా మాట్లాడ నేర్వాలి- తను చాలా హుందాగా వుండాలి. తన మొహంపై ఎప్పుడు చిరునవ్వు నాట్యముచేస్తుంటుంది. ఆ అలవాటును తను మానుకోవాలి తన తండ్రికన్న తను ఇంకా కట్టుదిట్టంగా వుండాలి కూలీలకు తన పేరుతల్తేనే వణుకుపుట్టేటట్టు చేయాలి. అతని మనస్సును అహం ఛాయలు దట్టంగా కప్పివేసాయి.

'చినబాబుగోరు,మీరు షా పుచ్చుకుంటారాండీ" అంటూ ఎంతో ఆదుర్దాగా ఉదయ్ మొహంలో మొహం పెట్టి అడిగాడు. అప్పుడు తెలిసింది ఉదయ్‌కి రైలు స్టేషన్‌లో ఆగిన సంగతి.

ఛి ... ఛీ స్టేషన్‌లోఅమ్మే టీని తనుపుచ్చుకోవడమా ? ఎంత ఇన్‌సల్ట్ ' మారయ్యను పట్టి గట్టిగా దులపా లనుకున్నాడు. కాని మారయ్య మొహంలోకి చూచి నాతడు ఆ పని చేయలేకపోయేడు.

'అక్కర్లేదులే. ఆ బేగ్‌లోని ఫ్లాస్క్ ఇటు అందివ్వు. అందులో టీ వుందిలే. ఇందా, సువ్వెళ్ళి టీ తాగు, కావలిస్తే టిఫిను పుచ్చుకో' అని మారయ్య చేతికి పది రూపాయల నోటు అందించాడు. మారయ్య చేతికి నోటు అందడము చూచి తను ... మెల్లిగాలేచాడు వెంకన్న. ఇద్దరూ బండి దిగేరు. అలువెళ్తున్న వారివైపే చూస్తూ ముందు వీళ్ళిద్దరిని డిస్‌మిస్ చెయ్యాలి. చిన్నప్పటి నుండి వాళ్ళు తనని చూచారు. తనతో ఆడుకున్నారు, పాడుకున్నారు. కాబట్టి వాళ్ళిద్దరికి తన దగ్గర చనువెక్కువ. లేకుంటే తను కాబోయే హక్కుదారు అని తెలిసికూడ స్టేషన్‌లో అమ్మే టీ త్రాగుతారా అని అడుగుతాడా ? దొంగ వెధవలు.' వాళ్ళను ఎన్నడూ చీదరించుకోని అతని మనస్సు ఈ రోజు ఉదయ్ ఆలోచనలకు తాళం వేసింది.

* * *

రైలు మళ్ళీ కదిలింది మారయ్య, వెంకన్న గబగబా కంపార్ట్‌మెంటులోకి ఎక్కారు. తన ఫ్లాస్‌లోని టీ త్రాగి వెంకన్న చేతికి ఫ్లాస్క్ అందించాడు. బేగ్‌లోని ఆపిల్‌పండు తీసి తినసాగాడు. తన చేతి గడియారము వైపు చూసుకున్నాడు ఉదయ్ 7-30 అయ్యింది ఇంకా వొచ్చే స్టేషన్‌లో బండి పదినిమిషాలే-ఆగుతుంది అనుకున్నాడుఉదయ్ మనస్సులో. అతని కంటిఎదురుగా వెళ్ళి సుకుమార్ విగ్రహంకదిలింది ఆరోజు తను మారయ్య, వెంకన్నలతోను సుభద్రతోను ఊరు చూడడానికి వెళ్ళాడు. సుభద్ర, సుకుమార్ అంత నలుపు కాదు. ఆమెది తెల్లని తెలుపు, అంతా చిన్నమ్మ పోలికలే. ఊరికే రేడియో వాగినట్టు వాగుతుంటుంది. ఊరు అంతా తిరిగి, అక్కడే దగ్గరలో వున్న వాళ్ళపెయింటింగ్‌ప్రెస్ వైపు నడిచారు అందరూ. అంతే సుభద్ర ఆ ప్రెస్‌లో కాలుపెట్టిందోలేదో, ఆమె ముఖము గంభీరంగా మారింది. పెద్ద, పెద్ద అడుగులు వేసి నడిచే ఆమె, చిన్న చిన్న అడుగులు వేసి ఎంతో సభ్యత ఉట్టి పడుతున్నట్టు నడి

పత్రికాయిదా పద్ధతడిత ఆయన ఆమెకు తాయెత్తు విభూతి యిచ్చాడు. ఆ తాయెత్తు గురించి నువ్వు అడిగినప్పుడు అందుకే ఆమె దుఃఖించి వుంటుంది. ఆమెకు ఈ ఆవేదన ఎప్పుడు తొలగిపోతుందో! ఎప్పుడు ఆమె తన పాపతో సంతోషంగా వుంటుందో! ఆమె హృదయంలో ఎప్పుడు పన్నీటి జల్లులు కురుస్తాయో!' అన్నాడు.

ప్రభాకర్ చెప్పినదంతా విన్నాక మిసెస్ డిసిల్వా మీద నాకున్న గౌరవం రెట్టింపయింది. భగవంతుడనే వాడంటూ ఒకడుంటే ఆమె పట్ల ఎందుకు యింత పక్షపాతంగా వున్నాడో అనుకున్నాను.

సాయంత్రం వరకూ రికార్డ్ ప్లేయర్‌తో కాలం గడిపి శలవు తీసుకుని యింటికి బయలుదేరాను. నా చూపులు మిసెస్ డిసిల్వా యింటివైపు పరుగులు తీశాయి. యింట్లో దీపాలు వెలుగుతూ కనిపించాయి. మిసెస్ డిసిల్వా హృదయంలో కూడా అలాటి దీపాలు వెలిగించమని సృష్టికర్తను ప్రార్థించాను ఆ నిశ్శబ్ద నిశీధిలో. యూదుల చేతుల్లో శిలువ వేయబడి వాళ్ళ ప్రపంచాన్ని చూడలేక తల ప్రక్కకు వొంపుకున్న ఏసుప్రభువును కళ్ళు తెరవమని వేడుకున్నాను.

కాలచక్రం ఓ ఆరేడు నెలలు తిరిగిపోయింది మిసెస్ డిసిల్వా మూడు నెలల మెటర్నిటీ లీవ్ తీసుకుందని తెలిసినప్పుడు నాకు కలిగిన ఆనందం అంతాయింతా కాదు. ఈ సారయినా ఆమెకు కడుపు కోత లేకుండా చెయ్యమని నా మనసులో మొక్కుకున్నాను. ప్రభాకర్‌ను ప్రతిరోజు అడుగుతూనే వున్నాను-అమ్మాయా? అబ్బాయా? అని

నా తొందరపాటుకు ప్రభాకర్ నవ్వేవాడు.

సినిమాటికెట్ కొరకు క్యూలో నిలబడాలన్నా సిటీబస్ కొరకు కొంత జపం చేస్తూ గుడ్లగూబలా బస్ స్టాప్ వద్ద నిలబడాలన్నా, సినిమా వార్తలు లేని పత్రికలు చూడాలన్నా నాకు తగని వొళ్ళు మంట. ఆ వొళ్ళు మంట యిప్పుడు మరీ ఎక్కువైంది. అది వేరే విషయ మనుకోండి. కారు గానీ స్కూటర్ గానీ కొనుక్కునే తాహతు నాకు లేదు. కాబట్టి వచ్చినట్టు వెళ్ళి బస్‌స్టాప్‌వద్ద నిలబడేవాణ్ణి. పదిన్నరకు ఆఫీసయితే తొమ్మిదిన్నర నుండి బస్ స్టాప్ వద్ద మంగళగిరి చాంతాడంత క్యూలో చీమలకంలా నిలబడాలి. మనం నిలబడే వుంటాము. బస్సులు మాత్రం అంతరిక్షపు నౌకల కంటే వేగంగా మనల్ని చూసి నవ్వుకుంటూ బస్ స్టాప్ వద్ద ఆగకుండా పోతాయి ఏదో గారడి వింతను చూస్తున్నట్టు చూడడం తప్ప మనమేమీ చేయలేము డ్రైవర్ కొంచెం తెలివైన వాడైతే బస్ స్టాప్‌కు దూరంగా బస్ ఆపుతాడు. ఆ బస్‌ను అందుకోవాలనే ఆతృతలో శరీరంలోవున్న బలాన్నంత కూడగట్టుకొని మనం పరుగెత్తేలోపల అది కాస్తా తుర్రుమంటుంది. ప్రతి రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. కానీ ఈ సిటీ బస్సులలో ఎలాటి మార్పు కనిపించడం లేదు. రాను రాను పరిస్థితి మరీ దుర్భరంగా తయారవుతోంది.

ప్రక్కన ఆ ంది. తరా చూస్తే ఆ ప్రక్కనే ప్రభాకర్‌వున్నాడు. దారిలో చెప్పాడు 'యీ మధ్యనే కొన్నాను. మా మామ కొనిపెట్టాడు.' అని వాళ్ళ మామను పదికాలాలపాటు క్షేమంగా చూడమని భగవంతుణ్ని ప్రార్థించాను. రోడ్డుమీద అట్టే జన సంచారం లేకపోవడంవల్ల స్కూటర్ చాలా స్పీడుగా పోతోంది. ఆ స్పీడువల్ల రయ్ మని గాలి చెవులవద్ద రొదచేస్తోంది. కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నాయి.

'కొంచెం స్పీడు తగ్గించు నా కళ్ళు తిరుగుతున్నాయి" అన్నాను.

ప్రభాకర్ నవ్వి స్పీడు మరి కొంచెం ఎక్కువ చేస్తూ 'అమ్మాయిలా భయపడతా వేమిరా!' అన్నాడు. కళ్ళు తిరుగుతున్నట్లనిపించి కళ్లు మూసుకున్నాను.

"మిసెస్ డిసిల్వా ప్రసవించిందా?" అడిగాను.

అతని మాటలు నాకు సరిగా వినపడ్డేదు.

"అమ్మాయి వచ్చిపోయింది పాపం. అమ్మాయి అంటె ఆమెకు చాలా యిష్టం' అన్న మాటలు వినిపించాయి.

నా మనసంతా చిందరవందర రయిపోయింది. ప్రతిసారి యాంత్రికంగా జరుగుతోంది. ఆమె చేసిన నేరం ఏమిటి? ప్రతి స్త్రీ తల్లి కావాలని కలలు కంటుంది. మిసెస్ డిసిల్వా అలానే కలలు కన్నది. అది తప్పా?

నిలబడ్డాను. ఓ పధ్ధెనిమిదేళ్ళ యువతి నా వద్దకొచ్చింది. బట్టలన్నీ చిరిగివున్నాయి. లెక్కలేనన్ని అతుకులున్నాయి ఆమె చీరె జారిపోతున్నా. చేతిలో ఓ చాప, ఆ చాటలో ఓ చిన్న పాప.

ఆ చాటను నాకు బాగా దగ్గరగా చూపిస్తూ 'బాబూ పది పైసలియ్యండి పిల్లదానికి పాలు కొనుక్కుంటాను రెండురోజుల్నుండి పాలు లెవ్వు" అంది.

నా కళ్ళముందు మిసెస్ డిసిల్వా మెదిలింది. దిక్కూమొక్కూ లేకుండా యిలా అడుక్కుతినే వాళ్ళకు పుట్టే పిల్లలు తిండిలేకపోయినా బ్రతుకుతారు. పుట్టిన పిల్లల్ని తిట్టుకుంటూ వాళ్ళను ఆధారంచేసుకుని వీళ్ళు బ్రతుకుతారు కానీ పిల్లల కోసం పిచ్చివాళ్ళలా తయారయ్యే మిసెస్ డిసిల్వాకు పుట్టిన పిల్లలు ఎందుకు బ్రతకడంలేదో? ఆమెను యింకా ఎంతకాలం పరీక్షిస్తాడో ఆ సృష్టికర్త?

నాలో గంతులేస్తున్న ఆలోచనలను అదిమిపెట్టుకుని ఆఫీసులోకి వచ్చాను. నా సీట్లోకూర్చుని డ్రాయర్లోంచి ఫైల్సుతీస్తూ ప్రక్కకు చూశాను. రామనాథం మరోవ్యక్తితో మాట్లాడుతున్నాడు, ఆ కొత్తవ్యక్తి ఎవరో అనుకున్నాను.

'ఇతను మిస్టర్ రంగరాజుగారు టెంపరరీగా అపాయింట్ చేశారు. మిసెస్ డిసిల్వా సీట్లో పని



చేస్తున్నారు" అంటూ రామనాథం అతన్ని పరిచయం చేశాడు.

రంగరాజుకు నవ్వడం హాబీకాబోలు. షేక్ హాండ్ యిస్తూ అమ్మాయిలా నవ్వాడు. బుగ్గలు సొట్టలు పడ్డాయి

"ఇంతకు ముందెక్కడయినా పనిచేశారా?"

నవ్వాడు. 'లేదండీ" అంటూ మళ్ళీనవ్వాడు అమ్మాయిలా.

ఇందాక ప్రభాకర్‌చెప్పిన విషయం జ్ఞప్తి కొచ్చింది.

మిసెస్ డిసిల్వా ప్రసవించిందట" అన్నాను

"ఎస్పెషోయ్" అన్నాడు రామనాథం ఆతృతగా.

"తెలీదు. పాపం పుట్టిన పాప చచ్చిపోయిందట" అన్నాను.

'నీ కెవరుచెప్పారు" రామనాథం బాధగా అడిగాడు

ప్రభాకర్ చెప్పాడు" అన్నాను.

'ఇంతకుముందు పుట్టినపాపలుచనిపోయారు. ఇప్పుడు పుట్టిన పాపకూడా చనిపోయిందా ?"

'అవును' అన్నాను.

మిసెస్ డిసిల్వాతో అంతగా పరిచయంలేని రంగరాజుకూడా చాలా సానుభూతి చూపాడు.

"వెడతానండి. అవతల రిప్లైచేయాల్సిన లెటర్స్ చాలా వున్నాయి"అంటూ వెళ్ళిపోయాడురంగరాజు

ఓ గంటయాక ప్రభాకర్ నా దగరికొచ్చాడు ప్రక్కసీట్లో వున్న రామనాథం పని అయిపోవడం వల్ల పెన్‌తో టేబిల్‌మీద నెమ్మదిగా దరువు వేస్తున్నాడు.

ఏమిటోయ్ మూర్తి, నా పరువు తీసేస్తున్నావ్' అన్నాడు బాంబ్‌షెల్ లా.

నా కర్థంకాక 'ఏమిటి ?" అన్నాను.

"మిసెస్ డిసిల్వా పాపచనిపోయిందని వాళ్ళకు చెప్పావుట ?'

'ఉదయం నువ్వే గదుటోయ్ చెప్పావ్" అన్నాను

ఇంతకుముందు పుట్టిన ముగ్గురు చనిపోయారని చెప్పానుగాని ఇప్పుడు పుట్టినపాప చనిపోయిందని చెప్పలేదు" అన్నాడు.

నాకేం సమాధానం చెప్పాలో తెలీలేదు. గుడ్లింత చేసుకుని ప్రభాకర్‌ను చూశాను.

'ఫ్యాటర్ చప్పుడువల్ల నేను సరిగా విన్లేదు" అన్నాను.

'ఇకముందయినా జాగ్రత్తగా విని యితర్లకు చెప్పు మహానుభావా' అన్నాడు. ప్రభాకర్ చిరునవ్వుతో.

'వెరీ సారీ" అన్నాను.

ఎవరో ఫ్రెండ్‌వస్తే ప్రభాకర్ వెళ్ళిపోయాడు.

లంచ్ అయ్యాక నేనూ, రంగనాథం మాట్లాడుకుంటున్నాం.

"- మనసంతా అదోరకంగా వుందోయ్' అన్నాను.

"ఎందుకు ?"


"నా నోటితో ఆ అశుభం పలికినందుకు నాకు చాలా అందోళనగా వుంది ప్రభాకర్ చెప్పింది సరిగా వినకపోవడం నాదే పొరపాటు" అన్నాను.

"ఛ నువ్వంతగా ఎందుకు బాధ పడతావు. నీది యింత సున్నిత హృదయమని నే ననుకోలేదు పొరపాట్లు జరుగుతూనే వుంటాయి. అదంతా మనసులో పెట్టుకోకు" అన్నాడు.

రామనాథం వోదార్పు మాటలు నాకు వోదార్పును కలిగించలేదు. నా మనసులో ఒక మూల అర్థంకాని ఆవేదన తెరలు తెరలుగా లేచింది. గుండెదడ హెచ్చింది.

నాలుగురోజుల తర్వాత ప్రభాకర్ దారుణమైన వార్త చెప్పాడు-'మిసెస్ డిసిల్వాకు పుట్టిన పాప రాత్రి చచ్చిపోయింది" అని.

తుపానులో చిక్కుకున్న నావికునిలా గిల గిలా కొట్టుకున్నాను కళ్ళు బైర్లుకమ్మాయి. కళ్ళముందు చిక్కటి చీకటి తెరలు సన్నగా వూగుతున్నట్టుగా వుంది. ఈసారి ఆ పాప చావుకు నేనే బాధ్యుణ్ణి. నా వల్లనే చనిపోయింది. నేనే చంపాను. మిసెస్




ఒకతను కాఫీతెప్పించి సర్వర్‌ను పిలిచి ఇలా దులిపాడు

"ఇదటయ్యా కాఫీ ఇందులో ఈగ వుంది చూశావా"

"బేడ కాఫీకి ఈగలు కాకపోతే ఏనుగులు వొస్తాటయ్యా" అన్నాడు సర్వర్.

డిసిల్వా ఆనంద భాండంలో విషబిందువుల్ని చిలకరించింది నేనే.

"మూర్తీ!' అన్న రామనాథం కంఠం వినిపించింది.

తల పక్కకు తిప్పి రామనాథంవైపు చూశాను.

"ఏం అలా వున్నావ్ ?"

"ఎలా వున్నాను ?"

"ఓ సారి అద్దంలో నీమొహం చూసుకో. నెం రోజుల్నుంచి వుపవాసం వున్న వాడిలా నీకళ్ళు పీక్కుపోయాయి. నిన్ను చూస్తుంటే భయం వేస్తోంది" అన్నాడు.

'మిసెస్ ,డిసిల్వా పాప చచ్చిపోయిందట" అన్నాను.

రామనాథం రెండు నిమిషాలు మౌనంగా వున్నాడు.

'ఇప్పుడర్థమయింది నువ్వెందు కిలావున్నావో. చూడుమూర్తి. నీకంటే వయస్సులో చిన్నవాడి కావచ్చు. కాని కొన్ని విషయాలలో నీకంటే నాకు అనుభవం ఎక్కువ వుంది. జీవితంలో జరిగే ప్రతి చిన్న పొరపాటుకూ మనమే బాధ్యులము అన్న దృష్టితో ఆలోచిస్తే జీవితంలో ఒక్క సెంటీమీటరుకూడాముందుకు అడుగువేయలేము ప్రతిచిన్న విషయాన్ని మైక్రోస్కోప్‌క్రిందపెట్టి పరీక్షగాచూసే మనస్తత్వం వున్న మనిషి ఎప్పుడూ భవిష్యత్తులోకి చూడదు. కొన్ని సంగతులు మర్చిపోవాలి. అప్పుడే మనం వూపిరి పీల్చుకోగలం. మనకు తెలీకండా చేసింది తప్పు అని నువ్వెందుకు అనుకుంటున్నావ్ ?" అన్నాడు

రామనాథానికి సమాధానం చెప్పడానికి నాకు వోపిక లేక పోయింది.

ప్రభాకర్ నెలరోజుల తర్వాత ఓ మధ్యాహ్నం పూట కంగారుగా నావద్దకు వచ్చాడు.

"మిసెస్ డిసిల్వాకు హిస్టీరియా అటాక్ వచ్చిందట. పాప పాప అని పలవరిస్తోందట. ఉండివుండి ఏడవటం, జుట్టు పీక్కోవడం, ప్లాస్టిక్ బొమ్మలతో ఆడుకోవడం. పెద్దగా అరవడం మొదలైనవన్నీ చేస్తోందట" అని చెప్పాడు.

నాకు కాళ్ళు చేతులు వణికాయి వణుకు. గుండెల్లో దడ వల్ల ఒక్క అక్షరంకూడా వ్రాయలేక పోయాను. పర్మిషన్ తీసుకొని యింటికెళ్ళాను. నేను అలా చెప్పకపోతే పాప బ్రతికేదేమో ? మిసెస్ డిసిల్వాకు హిస్టీరియా వచ్చేది కాదేమో ?

రెండునెలలు సెలవు పొడిగించాక మిసెస్ డిసిల్వా అఫీసుకు వచ్చింది. మొదట్లో ఆమెను గుర్తుపట్టలేక పోయాన. సన్నగా అస్థిపంజరంలా వుంది. ఆమె కళ్ళలో యిదివరకటి కాంతిలేదు. వాటిలో యిదివరకటి జీవంలేదు. వస్తువుల్ని, మనుషుల్ని గుర్తుపట్టడానికి మాత్రమే పనికొచ్చేవిలా వున్నాయి ఆమెచూపులు ఆమెలో పరధ్యానం ఎక్కువయింది పలకరిస్తే పలుకుతుంది. లేకపోతే యంత్రంలా తనపని చేసుకుపోతుంది. రెండురోజులవరకు ఆమెను చూడడానికి ధైర్యం చాలలేదు. నేరంచేసినవాడిలా తప్పించుకు తిరిగాను. ఆమె అలా అవడానికి నేనే బాధ్యుణ్ణి అన్న వుద్దేశ్యం నాలో బలంగా నాటుకుపోయింది. మూడోనాడుఅనుకోకుండా క్యాంటిన్లోఎదురయింది. తల వొంచుకుని తప్పించుకుపోవడానికి అవకాశం లేకపోవడంవల్ల ఆగాను.

పేలవంగా నవ్వింది. అది నవ్వులా లేదు. పచ్చికతో కళకళలాడిన భూమి ఎండి బీటలు వారినట్టుగా వుంది. ఆ నవ్వు చిగురులేని ఎండిన చింత చెట్టులా వుంది.

"బావున్నారా ?" అ న్నా ను అతికష్టంమీద పెదాల చివర మాటలు జతచేసుకుని.

తల ఆడించింది.

నా కళ్ళు క్రిందికిమూశాయి.

"మీ పాప..."

మధ్యలోనే అందుకుని 'ఎవరో గిట్టనివాళ్ళు శాపంపెట్టి వుంటారు. దాని చావు కోరుకుని వుంటారు' అంది బలహీనంగా.

నా పరిస్థితి వర్ణించాలంటే భాష చాలదు. మార్ఫియా లేకుండా నన్ను కోస్తున్నట్టుగావుంది నా గుండెను చీల్చి నిర్దాక్షిణ్యంగా నేలమీద పడ వేసినట్టు అనిపించింది.

'వస్తాను" అంటూ నా సీటువద్దకొచ్చాను.

నన్ను అనాలని అన్నదా అన్న అనుమానం నన్ను తొలవసాగింది.

క్యాంటీన్లో మిసెస్ డిసిల్వా అన్న మాటలు రామనాథానికి చెప్పాను.

'నాన్సెన్స్. ఆమె కెవరు చెప్తారు. ఆమె విచారంలో వుండడంవల్ల అలా అని వుంటుంది" అన్నాడు.

రెండురోజులు శెలవుపెట్టి యింట్లోనే ఒంటరిగా కూర్చున్నాను.

కొన్నిరాత్రులు ఒకే రకమయిన కల... పొడుగాటి గోళ్ళతో వికృతంగావున్న నా చేతులతో యింకా కళ్ళు తెరవని రక్తంముద్దలావున్న మిసెస్ డిసిల్వా పాపను ఎత్తుకుని క్రిందవున్న అగాధమైన లోయలోకి విసిరినట్టు... పాప పాప అంటూ ఆ లోయ ప్రతిధ్వనించేట్టు మిసెస్ డిసిల్వా అరుపు... ఆమె అరవులు ఎక్కువయ్యేకొద్దీ నా వికటాట్టహాసం ఎక్కువయినట్టు... ఆమె అరవులు ప్రపంచమంతా ఆవరించినట్టు... హఠాత్తుగా మెలకువ వచ్చేది తర్వాత కన్ను మూతపడేదికాదు.

ఉద్యోగం మానేసి ఈ వాతావరణానికి, ఈ జ్ఞాపకాలకు, ఈ వ్యక్తులకు చాలా దూరంగా ఎక్కడికయినా వెళ్ళిపోదామనిపించింది. నేనా పనిచేయకుండానే నాకు ప్రమోషన్ వచ్చింది. వైజాగ్‌లో వేశారు. వెళ్ళేటప్పుడు అందరికీ చెప్పి వెళ్ళాను.

వైజాగ్‌లో బాగానే వుండడంవల్ల నేను అనుభవిస్తున్న క్షోభ కొంతవరకు మర్చిపోయాను. మర్చిపోలేనివి కొన్ని కనిపించినప్పుడు, పిల్లలులేనివాళ్ళను చూసినప్పుడు, హిస్టీరియావున్న ఆడాళ్ళను చూసినప్పుడు మనసంతా రంపంతో కోస్తున్నట్టుగా వుండేది.

పన్నెండేళ్ళు గడచిపోయాయి.

రామనాథానికి మంచి కంఠం వుండటంవల్ల, ఉద్యోగం మానేసి సినిమాల్లో ప్లేబాక్ పాడుతున్నట్టు తెలిసింది. అతన్ని కలుసుకోలేకపోయినా అతని గొంతు మాత్రం అప్పుడు వినే అదృష్టంకలుగుతుంది. రామనాథం పాటవింటుంటే గడచినరోజులు పాటలో పల్లవిలా పదేపదే జ్ఞాపకం కలుగుతుంది. రంగరాజు యింకా యూడీగా మగ్గుతున్నట్టు తెలిసింది. మిసెస్ డిసిల్వా ఉద్యోగానికి రాజీనామా యిచ్చిందని ప్రభాకర్ వ్రాశాడు కొంతకాలంనుంచి ప్రభాకర్ ఉత్తరాలు వ్రాయడం మానేశాడు. మిసెస్ డిసిల్వా ఏం చేస్తుందో, ఎక్కడుందో తెలుసుకోవాలని ఆరాటపడ్డ నాకు నిరాశేమిగిలింది.

ఈ పన్నెండేళ్ళలో నేనుచేసిన ఘనకార్యాలు.

పెళ్ళిచేసుకున్నాను.

ముగ్గురు పిల్లల తండ్రినయ్యాను అయిష్టంగానే.

ముగ్గుర్ని నలుగురిగా చేయాలనే సంకల్పంతో మళ్ళా పుట్టింటి కెళ్ళింది మా ఆవిడ! బాధ్యతలు నెత్తిన పడటంవల్ల వెంట్రుకలు పల్చబడ్డాయి. అక్కడక్కడ తెల్లబడ్డాయి. అప్పుడప్పుడు ఒప్పటి ఆఫీసుజీవితం...ప్రభాకర్... రామనాథం...రంగరాజు... మిసెస్ డిసిల్వా...


* * *

"మిసెస్ డిసిల్వా" అన్నాను పెద్దగా.... అవం దంగా అది రైలుస్టేషన్ అన్న సంగతి బొత్తిగా మరచిపోయి

మిసెస్ డిసిల్వా నా దగ్గర కొచ్చింది పన్నెండేళ్ళ క్రితం ఫ్రాక్స్ వేసుకునే మిసెస్ డిసిల్వా ఇప్పుడు చీరెకట్టుకుంది. కళ్ళకు గోల్డుఫ్రేమ్ కళ్ళజోడు మొహంలో పరిపూర్ణత హుందాతనం కనిపించింది మనిషి నవ్వకపోయినా నవ్వినట్టుగా వుంది.

'మిస్టర్ మూర్తి మిమ్మల్ని గుర్తుపట్టలేకపోయాను" అంది కళ్ళజోడు తీసి చీరె కొంగుతో తుడుచుకుంటూ.

రాత్రిలో నాతి



—చిత్రం; వి. రామచంద్రరావు

"సగం ముసలివాడినై పోయాను గదూ" అన్నాను.

ఆమె నవ్వింది. ముందెప్పుడూ నవ్వనంత నిగరగా, అందంగా.

"నేనూ మీలానే అయిపోయాను" అంది

ఈసారి నవ్వడం నా వంతయింది.

మాట్లాడుకోవడం కంటే ఆ సమయంలో ఒకరినొకరు నిశ్శబ్దంగా చూసుకోవడం బాగుంటుందనిపించింది.

"మీ పిల్లలా?' అన్నాను.

"అవును" అంది వినయంగా నవ్వుతూ.

బిస్కెట్స్ పాకెట్లు యింకేవేవో తినుబండారాలు పెట్టుకుని పోతున్న బండి కనిపించి కేకవేశాను. మూడు చాక్లెట్ డబ్బాలుకొని వాడికిడబ్బిచ్చాను.

"ఇలారండి" అన్నాను పిల్లల్ని

తల్లి కొంగు పట్టుకున్న వాళ్ళు నన్నొక వింత కీటకంలా చూస్తున్నారు.

"మీరు చెప్పండి."

"ఆయన అంకుల్ మూర్తి. పర్వాలేదు వెళ్ళండి" అంది.

సందేహంగా చూస్తూ కుర్రాడు నావైపు రెండడుగులు ముందుకు వేశాడు. రెండో పాప నావద్ద కొచ్చింది. మూడో పాప మాత్రం నన్ను బూచి అనుకున్నట్టుంది. తల్లిని బల్లిలా కరుచుకుంది

ఇద్దరికీ చెరొక డబ్బా యిచ్చాను.

"మీ పాపకు మీరు యివ్వండి.' అంటూ మిసెస్ డిసిల్వా చేతికిచ్చాను.

ఇంతలో రైలు గంట కొట్టారు.

"అరరె! మా రైలువచ్చింది."అందికంగారుగా.

మిసెస్ డిసిల్వాను యింతకాలంతర్వాత కలుసుకుని ఏం మాట్లాడలేక పోయానే అని నాకు అసంతృప్తి కలిగింది.

ఆమె తన బ్యాగ్‌లోంచి ఓ విజిటింగ్‌కార్డుతీసి నాకిచ్చింది.

'వస్తామండి మిస్టర్‌మూర్తి బొంబేవస్తే తప్పకుండా మా యింటికిరండి. ఆ కార్డులో మా వారి అడ్రసు వుంది" అంది.

సామానులు తీసుకుని పోర్టర్ పోతున్నాడు.

వెనక్కి తిరిగి చూసుకుంటూ మిసెస్ డిసిల్వా వెడుతోంది.

ఆమె వెనక పిల్లలు కోడిపెట్టవెంట కోడిపిల్లల్లా వెడుతున్నారు.

అశాంతితో నిండిన నా మనసు ప్రశాంతంగా హాయిగా వుంది

కెరటాలకు శుభ్రపడ్డ సముద్రపు ఒడ్డుకంటే నిర్మలంగా వుంది నా హృదయం.

ఏదో నేరంచేసిన నేరస్తుడిలా అంతరాత్మతో రాజీకుదరక బాధపడుతున్న నాకు ప్రకృతంతా కళకళ లాడుతున్నట్టు మనుషులంతా ఆనందంగా వున్నట్టు అనిపించింది.

మిసెస్ డిసిల్వా ఎక్కిన రైలు వెళ్ళిపోయింది.

హాయిగా గాలి పీల్చుకుని జేబులో వున్న విజిటింగ్ కార్డు తీశాను.

డి. రామశాస్త్రి

జనరల్ మేనేజర్

భారత్ లివర్ ప్రొడక్ట్స్

ఫోర్ట్—బొంబాయి-1.

అని వుంది.

నా కాశ్చర్యం వేసింది.

మిసెస్ డిసిల్వా మళ్ళా పెళ్ళి చేసుకుందా? ఎందుకు?

డిసిల్వా అంటే యిష్టంలేకనా?

పుట్టిన పిల్లలంతా చచ్చిపోతున్నారన్న సెంటిమెంటు వల్లనా?

ఏమో?

నా కర్థంకాదు.

అంతలో టికెట్ల గంట కొట్టారు.

లేచాను. ★